జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 09-4-2025 పేజీలు : 8




3

## ప్రజలకు పీఎం సూర్యఘర్ పథకం పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ద్వారా ఉచిత విద్యుత్ సరఫరా**
**కిలో వాట్ కు 30 వేలు , 2 కేడబ్ల్యూ కు 60 వేలు, 3 కేడబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ**
**సోలార్ విద్యుత్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



# వరి కోతలు షురూ



**సిరిసిల్ల, ఏప్రిల్ 8 :**
యాసంగిలో భారీగా అన్నదాతలు వరిసాగు వైపు మొగ్గు చూపారు. ఇంట్లో సిరులు కురిపిస్తుందని ఎంతో ఆశపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగిలో 1.82 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా 1.78 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. పౌరసరఫరాల శాఖ ఒకవైపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తూ ధాన్యం సేకరణకు సన్నద్ధం చేస్తున్నారు. ఇదేక్రమంలో రైతులు హార్వెస్టర్లతో వేగంగా కోతలు ప్రారంభించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వరికోతలు, కొనుగోలు కేంద్రాల సందడితో రైతులు బిజీబిజీగా మారిపోయారు. యాసంగిలో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతూ వరి పంటను దక్కించుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో రోజురోజుకు నీటిమట్టాలు తగ్గిపోవడంతో చివరి దశలో వరి పంటను దక్కించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా పొలాలకు నీటిని అందిస్తూ కాపాడుకుంటున్నారు. బీటలు వారుతున్న పొలాలతో రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో అకాల వర్షాలు భయపెడుతున్నాయి. వడగండ్ల వర్షాలు, దిగుబడిపై ప్రభావం చూపుతుందని ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో యాసంగి సాగు 1.82 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేసుకున్నారు. ఇందులో వరి 1.78 లక్షల ఎకరాలు, గోధుమ 109 ఎకరాలు, జొన్నలు 3.13 ఎకరాలు, మొక్కజొన్న 1975 ఎకరాలు, పెసర్లు 4324 ఎకరాలు, కందులు 300 ఎకరాలు, పల్లి 26 ఎకరాలు, పొద్దు తిరుగుడు 350 ఎకరాలు సాగు చేశారు. పంటలు చేతికి వచ్చే దశలో భూగర్భ జలాలు పడిపోయాయి. జిల్లాలో సరాసరి 11.27 మీటర్ల లోతుల్లోకి జలాలు పడిపోయాయి. మిడ్ మానేరు ప్రాజెక్టులో 27.55 టీఎంసీల సామర్థ్యానికి 8.011 టీఎంసీలకు నీటి నిల్వలు పడిపోయాయి. జిల్లాలో మార్చినెల నాటికి బోయినపల్లిలో 8.17 మీటర్ల లోతులో నీటి నిల్వలు పడిపోగా, చందుర్తిలో 7.25, గంభీరావుపేటలో 12.90, ఇల్లంతకుంటలో 7.53, కోనరావుపేటలో 11.91, ముస్తాబాద్‌లో 13.42, రుద్రంగిలో 8.50, సిరిసిల్లలో 14.28, తంగళ్లపల్లిలో 9.88, వీర్నపల్లిలో 15.22, వేములవాడ రూరల్‌లో 5.84, వేములవాడ అర్బన్‌లో 16.52, ఎల్లారెడ్డిపేటలో 17.84 మీటర్ల లోతుల్లోకి భూగర్భ జలాలు పడిపోయాయి.

### జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏప్రిల్ రెండవ వారం నుంచి ధాన్యం మార్కెట్‌కు వస్తుందని అంచనాతో అందుకు అనుగుణంగానే కొనుగోళ్లు చేసే దిశగా అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఇప్పటికే 34 కేంద్రాలు ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు ధాన్యం ధర ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రూ.2300 చొప్పున కొనుగోలు చేయనున్నారు. జిల్లాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని గ్రామాల్లోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేశారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్**
**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నిబంధనల ప్రకారం పరిష్కరించాలి**
**ఎస్సీ ఎస్టీ కేసులలో తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి**
**ఎన్టిపిసి మిల్లినియం హాల్ లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా అధికారులతో సమీక్షించిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాంచందర్**

4 లో..




## రాజకీయలకతీతంగా... చొప్పదండి అభివృద్ధి

- ఎన్నికలవరకే రాజకీయం.. మిగతా ఐదేండ్లు పార్టీలకతీతంగా అభివృద్ధిపై దృష్టి కలిసుంటే అభివృద్ధి సాధ్యం
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదు
- అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

7 లో..



# ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ద్వారా ఉచిత విద్యుత్ సరఫరా**

**కిలో వాట్ కు 30 వేలు , 2 కేడబ్ల్యూ కు 60 వేలు, 3 కేడబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ**

**సోలార్ విద్యుత్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్-08:**
పెద్దపల్లి జిల్లాలోని ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సోలార్ విద్యుత్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బీజ్లి యోజన పథకం అమలు చేస్తున్నామని, ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి పై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. ఇంటి పై 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని అన్నారు.ఇంటి పై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, కిలో వాట్ కు 30 వేలు , 2 కే.డబ్ల్యూ కు 60 వేలు, 3 కే.డబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ప్రభుత్వం రెడ్కో ద్వారా అందించే వివిధ




సబ్సిడీలను వివిధ శాఖల అధికారుల ద్వారా సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సోలార్ ప్లాంట్ ను మన ఇంటి పై ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనకు ఉచిత విద్యుత్ అందుతుందని, మన అవసరాలకు మించి అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సమయంలో గ్రిడ్ కు విక్రయించడం ద్వారా మనకు ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు.ఈ సమావేశంలోజడ్పీసీఈవో నరేందర్, డి ఆర్ డి ఓ కాలిందిని, ఎల్.డి.ఎం.వెంకటేష్,సంబంధిత అధికారులు, విద్యుత్ శాఖ ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంపై విద్యార్థుల అవగాహన

**క్షేత్ర పరిశీలనలో ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు..**

**జమ్మికుంట, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని పత్తి మార్కెట్ లో జరుగుతున్న వ్యాపార లావాదేవీలను, కొనుగోలను తెలుసుకునేందుకు ఎస్ఆర్ యూనివర్సిటీ లో బీఎస్సీ అగ్రికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పత్తి మార్కెట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పత్తి మార్కెట్లో జరుగుతున్న క్రయ విక్రయాలతో పాటు వివిధ పంటల సాగు ఖర్చుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పత్తి మార్కెట్ పరిశీలన ద్వారా విద్యార్థులలో పాఠశాల విద్య మరియు యదార్థ వ్యవసాయ అనుభవాల మధ్య వంతెనగా పని చేస్తుందని, వ్యవసాయ రంగంలో తమ ప్రాక్టికల్లో అవగాహన పెంచుకోవడం కోసం ఈ విజిట్ ఎంతో గాను ఉపయోగపడుతుందని మార్కెట్ కార్యదర్శి మల్లేశం తెలిపారు.




జమ్మికుంట పత్తి మార్కెట్ విజిట్ కు దాదాపు 85 మంది బిఎస్సి అగ్రికల్చర్ రెండవ సంవత్సర విద్యార్థులు పాల్గొని మెలుకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూపాల్ రాజ్, శ్రీను ,సాయి కృష్ణారెడ్డి, పూజ శ్రీ వాత్సవ్, శ్రావ్య ముత్త, డాక్టర్ విజయ్ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

**- ఏప్రిల్ 19 నుండి పిలుపునిచ్చిన కార్మికులు**

**జమ్మికుంట, ఏప్రిల్08, ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు ఏప్రిల్ 19 తర్వాత సమ్మె6కు వెళ్తున్నట్లు ఎంపీడీవో భీమ్ సేనా కు తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సిఐటి అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిపిస్టో ప్రకారం హామీలు నెరవేర్చాలని లేదంటే సమ్మెకు దిగుతామని కార్మికులు తెలిపారు. గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు పరచాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానని మంత్రి సీతక్క చెప్పినప్పటికీ జీతాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పిఆర్సి లోనికి తీసుకోవాలని జీవో నెంబర్ 51 సచి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు అన్నట్టు టీ కేటా గిరిల వారిగా నియమించాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్డ్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ డిమాండ్లతో రాష్ట్ర నాయకత్వం పలుమార్లు పంచాయతీరాజ్ మంత్రి సీతక్క కు వినతి పత్రాలు ఇచ్చిన



పంచాయతీరాజ్ సమస్యలపై దృష్టి పెట్టడం లేదమీ అన్నారు.ముఖ్యమంత్రి మా సమస్యల పట్ల చొరవ చూపడం లేదు గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు ఈనెల 19 తర్వాత ఏక్షిణమైన సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండిగ రవీందర్రావు ప్రధాన కార్యదర్శి లడ్డూనూరి కుమార్ కోశాధికారి మ్యకల్లమల రాము జిల్లా కార్యవర్గ సభ్యులు ఆసాల సారయ్య తిరుపతి రాజ కొమురయ్య మొగిలి సంపత్ సదానందం రమేష్ రవి స్వామి ఆదిరెడ్డి భద్రయ్య ఈ కార్యక్రమంలో 30 మంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చొప్పదండి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంగుమ్లాపూర్ లొ 12,13,14 తేదీల్లో శ్రీ సీతా రాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని నిర్వాహక కమిటీ మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఆహ్వానించింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, యువజన కాంగ్రెసు అసెంబ్లీ జనరల్ సెక్రటరీ కొలపురి శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ దుంపల మోహన్, వెల్మ బాపురెడ్డి, గద్దె తిరుమల్ లు పాల్గొన్నారు.

# బీజేపీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కష్టపడాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 08( ప్రజాజ్యోతి ) :**ఇల్లందకుంట మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణ రెడ్డి ఆధ్వర్యంలో క్రియాశీల ్యలందరితో ాావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి బీజేపీ జిల్లా కార్యదర్శి సి హెచ్ నరసింహరాజు హాజరై మాట్లాడుతూ ఎన్నికల పరంగా సంస్థాగతంగా పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు.అలాగే 10,11,12 తేదీలలో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలను వివరించే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బై రెడ్డి వెంకటరమణా రెడ్డి,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,బీజేపీ ఆవిర్భావ వేడుకల మండల కన్వీనర్ మట్ట పవన్ రెడ్డి, కో కన్వీనర్ లు గుత్తికొండ రాంబాబు, కమ్మగోని అజయ్,కొత్త శ్రీనివాస్, కంకణాల రవీందర్ రెడ్డి,గురుకుంట్ల సాంబయ్య, అంతం ఎల్లా రెడ్డి,కందాల రాజేందర్,రావుల విజయ్ బాబు,మురహరి శంకర్,తుపాకుల సతీష్, బొమ్మడి తిరుపతి,జంగం సమ్మయ్య పాల్గొన్నారు.

# కొండగట్టుకు బయలుదేరిన మీర్జంపేట్ హనుమాన్ దీక్షపరులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 8ః**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో గల హనుమాన్ దీక్షపరులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్ష మాల వేసుకుని మంగళవారం రోజున కొండగట్టు దేవాలయానికి బయలు దేరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం పచ్చిక శివారెడ్డి బొడ్డుపల్లి మల్లేష్ బొడ్డుపల్లి శంకర్ పుల్లూరి సాగర్ జనగామ రాజ్ కుమార్ కొప్పుల వంశీ కొప్పుల వినయ్ కొప్పుల సంతోష్ మూల సూర్య సిరికొండ సతీష్ప్ తదితరులు ఉన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్**

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నిబంధనల ప్రకారం పరిష్కరించాలి**

**ఇండస్ట్రీయల్ పార్క్ లో ఎస్సీ ఔత్సాహికవేతలకు భూ కేటాయింపు అవగాహన**

**ఎస్సీ కార్పొరేషన్ క్రింద నూతన లబ్ధిదారులకు పథకాలను అందించాలి**

**ఎస్సీ ఎస్టీ కేసులలో తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి**

**ఎన్టిపిసి మిల్లినియం హల్ లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా అధికారులతో సమీక్షించిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాంచందర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -08:** బడుగు బలహీన వర్గాలఅభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్ అన్నారు. ˇళవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాంచందర్ ఎన్టిపిసి మిల్లినియం హాల్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , పెద్దపల్లి డిసిపి, మంచిర్యాల డిసిపి అగడి భాస్కర్, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసెర్చ్ అధికారి డి. వరప్రసాద్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్ మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదు చేయాలని, నిందితులకు చట్టం ప్రకారం శిక్ష పడేందుకు వీలుగా అవసరమైన సాక్ష్యాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్ట్ చేయాల్సి ఉంటుందని అన్నారు. నిమ్న వర్గాల యువత పరిశ్రమల స్థాపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు సబ్సిడీ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. రామగుండం, బెల్లంపల్లి లో ఉన్న ఇండస్ట్రీయల్ పార్క్ లో ఎస్సీ ఔత్సాహిక వేత్తలకు భూ కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.ఔత్సాహికవేత్తలకు గ్యారెంటీ లేకుండా రుణాలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బ్యాంకులు తూచ తప్పకుండా పాటించేలా చూడాలని అన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన, స్టాండప్ ఇండియా, ముద్రా రుణాలు వ్యాపారవేత్తలకు అందించాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరిశ్రమలకు సబ్సిడీ సొమ్ము విడుదలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ క్రింద వివిధ సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు మళ్లీ ఎంపిక కాకుండా నూతన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే వివిధ సబ్సిడీల పై ఎస్సీలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రభుత్వ పథకాలు అవసరమైన వారు వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, కులాంతర వివాహాల సబ్సిడీ సకాలంలో అందే విధంగా చూడాలని అన్నారు. బ్యాంకుల ద్వారా ఎస్సి లబ్దిదారులకు విద్యా రుణాలు మంజూరు ఎలా జరుగుతుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా రుణాల పంపిణీ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. భూ వివాదాల సమయంలో సర్వే నిర్వహించాలని అన్నారు. దళితుల భూమిని ఆక్రమించాలని చూసే వారి పై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు అరెస్ట్ చేయడం లేదనే మాట బయట బలంగా వినపడుతుందని, తప్పుడు కేసు కాని పక్షంలో తప్పనిసరిగా విచారించి నిందితులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ కేసులలో తీర్పులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. చట్టరీత్యా పోలీస్ అధికారులు నడుచుకోవాలని , పేదలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు కావాలని అన్నారు.ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని శాఖల వారిగా బ్యాక్ లాగ్ పోస్టులు, కారుణ్య నియామకాలు, పదోన్నతుల పెండింగ్ వివరాలను అందించాలని అన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్టిపిసి, సింగరేణి, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కింద జరిగే భూసేకరణలో దళితులకు కూడా న్యాయమైన పరిహారం తప్పనిసరిగా అందజేయాలని, పరిహారం అందించిన తర్వాత మాత్రమే భూ బదలాయింపులు జరగాలని అన్నారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ క్రింద నమోదైన కేసులలో బాధితులకు చట్ట ప్రకారం పరిహారం అందించామని అన్నారు. బాధితులకు ఉపాధి కల్పన కింద రేషన్ షాప్ డీలర్ షిప్, వారి పిల్లలకు గురుకులాలు, కేజీబీవీ చేర్పించి నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకం కింద 2024-25 సంవత్సరంలో 5 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 3 అర్హులను ఎంపిక చేసి 47 లక్షల చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. డిగ్రీ , ఇంజనీరింగ్ కాలేజీలో క్యాంపు ఏర్పాటు చేసి ఈ పథకం పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కులాంతర వివాహాల క్రింద ఈ సంవత్సరం 16 జంటలకు 40 లక్షలు పంపిణీ చేశామని అన్నారు.అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కనీస సౌకర్యాల కోసం రూ.7.8 కోట్లు మంజూరు

**కాంగ్రెస్ నాయకులు బొంతల,మహంకాళి**

**గోదావరిఖని , ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**




రామగుండంనియోజకవర్గంలోని 670 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు రూ.7.8 కోట్లు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ నాయకులు మహంకాళి స్వామి తెలిపారు.మంగళవారం గోదావరిఖని క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ వాటికి కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యే చొరవ తీసుకొని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రిని ఒప్పించి రూ.7కోట్లు నిధులు మంజూరు చేయించారని చెప్పారు. నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణం కోసం రూ.3 కోట్లు,ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం కోసం మూడున్నర కోట్లు రూపాయలు,విద్యుత్ సరఫరా కోసం రూ. 1.7 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు.ఈ మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తోపాటు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.నిత్యం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై ప్రతిపక్ష నేతలు అనవసరపు నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.ప్రతిపక్షాల విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం చెబుతున్నారని తెలిపారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు పెద్దల్లి ప్రకాష్, కొలిపాక సుజాత,తిప్పారపు శ్రీనివాస్,యుగంధర్,సింహాచలం పాల్గొన్నారు.

# రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో మొబైల్ ఎగ్జిబిషన్

**చొప్పదండి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**




స్పేస్ ఆన్ వీల్స్ మొబైల్ షన్మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా లో నిర్వహించారు. రుక్మాపూర్ గ్రామంలోని సైనిక గురుకుల పాఠశాలలో మంగళవారం స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శించారు. ప్రదర్శన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ద్వారా నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, హైదరాబాద్ చేపట్టబడిన వినూత్న ప్రచార యాత్ర లో అంతర్భాగం. అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్న లక్ష్యంతో ఎన్ ఆర్ ఎస్ సి సంస్థ "స్పేస్ ఆన్ వీల్స్" 2 సంవత్సరాలుగా నిర్వహిస్తు న్నారు. అంతరిక్ష విద్య, అనుభవాలను సందర్శించడానికి తక్కువ అవకాశాలు ఉన్న గ్రామీణ పిల్లలకు అందించడం దీని లక్ష్యం. ప్రత్యేకంగా డిజైన్ చేసిన బస్సు ఉపయోగించి గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో గల కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానాన్ని తీసుకువెళ్లే లక్ష్యంతో రూపొందించారు. ఈ ప్రత్యేక వాహనంలో ఉపగ్రహ నమూనాలు, లాంచ్ వెహికల్స్, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు, భవిష్యత్తు ప్రాజెక్టుల వివరాలు, అంతరిక్ష విజ్ఞాన సంబంధిత వీడియోలు ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న ముఖ్య అతిథి సైంటిస్ట్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్ కూలంకషంగా విద్యార్థులకు అర్థమయ్యేటట్లు వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సహనంతో సమాధానాలు చెబుతూ స్పష్టంగా వివరించారు . అనంతరం విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలన్నా ఆసక్తిని వ్యక్తి పరిచారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయి. శాస్త్రవేత్త డాక్టర్ టి. శంకర్ ప్రసాద్ వివిధ ఉపగ్రహాలు, ప్రయోగ వాహనాల నమూనాలను వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను డైరెక్టర్ కల్నల్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి, ఉపాధ్యాయులు సత్కరించారు.

# రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడం మనందరి బాధ్యత

**రాజ్యాంగ విలువలు అందరూ కాపాడాలి**

**గ్రామాల్లో జోరుగా జై భీం,జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమాలు**

**నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



**ఇల్లందకుంట,ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** ఏఐసీసీ పిలుపు మేరకు గ్రామాల్లో వాడ,వాడల జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రలకు విశేష స్పందన లభిస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొంటున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించగా ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాదయాత్రలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ భాగంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గాంధీని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ అవహేళనలకు పాల్పడుతున్నారని, దేశంలో న్యాయ సమానత్వం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర మంచి సత్ఫలితాన్ని ఇచ్చిందని అదే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మేము అందరం తీసుకుంటామని తెలిపారు.పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల పట్ల వెంటనే క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ పాటుపడితే మతవిద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి ముప్పు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంథాలయంని సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**జమ్మికుంట, ఏప్రిల్08( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రంధాలయాన్ని సందర్శించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల మేధో వికాసం పెరుగుతుందని, విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలని అన్నారు. గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని, పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదివి విజయం సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహణ అధికారి కనకలక్ష్మి, అధ్యాపకులు శ్యామల, ఉమా కిరణ్,లైబ్రరీ ఇంచార్జ్ సౌందర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి 9 ఏళ్లకోసారి బేగంపేటలో గంగాదేవి బీరన్న ఉత్సవాల జోష్!




**రామగిరి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన బేగంపేట గ్రామంలో గంగాదేవి బీరన్న ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యాదవుల కులదైవంగా పూజించబడే బీరన్న కొలుపు ఉత్సవాలు ఏటా జరిగే పండుగల కన్నా ప్రత్యేకం., ఎందుకంటే ఇవి ప్రతి 9 సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే నిర్వహించబడతాయి! ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ఉత్సవాల్లో గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో నిండిపోయింది. ఒగ్గుడోలు, డప్పుల ధ్వనులతో ఊరంతా ఉత్సాహంగా మారిపోనుంది. భక్తులు బీరన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ, తమ కోరికలు తీరాలని ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామ యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ, మండలంలోని ప్రజలందరూ పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న ఆర్నకొండ గ్రామస్తులు

**చొప్పదండి ,ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం అర్నకొండ గ్రామస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం స్థానిక ఆర్నకొండ ప్రసాంజనేయస్వామి దేవాలయం లో అర్చకులు గా పనిచేస్తున్న నమిలికొండ మురళి కృష్ణ సతీమణి పావని ఆకస్మికంగా మృతి చెందారు. అర్చకుడు పేదరికంతో భార్య దహన సంస్కారాలు చేయలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో గ్రామస్తులు చందాలు వేసుకోని ఒకే గంటలో యాభై వేల రూపాయలు పోగుచేసి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు.మిగిలిన సోమ్మును దినకర్మ నిర్వహణ కు పూజారికే అందించారు.పదేళ్ళ క్రితం ఆర్నకొండ ప్రసాంజనేయస్వామి దేవాలయం లో పూజారిగా పనిచేయటానికి వచ్చిన మురళి కృష్ణ పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో పూజారికి అండగా నిలిచిన గ్రామస్తులను మండల అర్చక సంఘం నాయకుడు సింహాచలం ప్రభాకరాచార్యులు అభినందించారు.



# వీర హనుమాన్ శోభ యాత్ర

**విశ్వవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే-కొత్తకోట శివానంద స్వామి**



**ముత్తారం ఏప్రిల్, 08 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఓడేడ్ గ్రామంలో ఎర్రబెల్లి హరీష్ రావు ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆధ్యాత్మిక గురువు కొత్తకోట శివానంద స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా సనాతన ధర్మ ఆచరణలో ప్రతి ఒక్కరూ మామేకం కావాలి అని అన్నారు.హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేందుకు కార్యచరణ చేసుకోవాలని హిందూ బంధువులకు పిలుపునిచ్చారు.అనంతరం హనుమాన్ విగ్రహంతో,హనుమాన్ మాల భక్తులు,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,హిందూ బంధువులు అడవిరాంపూర్ మీదుగా ముత్తారం తిరిగి ఓడేడు వరకు భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలోకిషన్ రెడ్డి,కుమార్, గట్టయ్య, శ్రీనివాస్,నవీన్ శర్మ,ప్రశాంత్,శశిధర్ చార్యులు, అనం తుల సంతోష్,ఐత రాజు,కోటగిరి అంజి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జివో 21 రద్దు కొరకు మంథని జెఎన్టీయూ కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన




**రామగిరి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జివో నెం.21కు వ్యతిరేకంగా మంథని జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టీయూ) ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకులు మంగళవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. 21 ఏళ్లుగా యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో విద్యాబోధన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు తాము అంకితభావంతో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిందని, కానీ తాజా జివో 21 ద్వారా తాము పక్కన పడేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జివో 21ను అమలు చేస్తే తమకు తీరని అన్యాయం జరుగుతుందని, తమ ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రాన్ని సమర్పించి, మంగళవారం మధ్యాహ్నం నుంచి విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. నిరసన కార్యక్రమంలో రాష్ట్ర జెఏసి సమన్వయకర్తలు మహేందర్, కుమార్, విద్యాసాగర్ కీలకంగా పాల్గొనగా, వివిధ విభాగాల అధ్యాపకులు సదానందం, జి శ్రీధర్, కె తిరుపతి, జి శ్రీకాంత్, జి రాజేశ్ తదితరులు సహా మొత్తం 35 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్షం కార్యక్రమం నిర్వహించారు



**కోనరావుపేట: ఏప్రిల్.8(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కోనరావుపేట -2 అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషన్ పక్షం కార్యక్రమం నిర్వహించవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ గంగ లక్ష్మి మాట్లాడుతూ పోషన్ పక్వాడ కార్యక్రమం 8 .4 .25 నుండి 22 .4. 25 వరకు 15 రోజులు అంగన్వాడి కేంద్రాలలో షెడ్యూల్ ప్రకారంగా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ షెడ్యూల్లో భాగంగా ఈరోజు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత అనగా గర్భవతి నుండి మొదలుకొని రెండు సంవత్సరాల పిల్లల వరకు ఈ మధ్యకాలంలో జరిగే గర్భవతి తీసుకునే పోషకాహారము, మరియు ఆరోగ్య పరీక్షలు, బాలింత సంరక్షణ, రెండు సంవత్సరాల వరకుబిపిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి తల్లులకు అవగాహన కలిగించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు , పిల్లలకు బరువులు తీయడం. గర్భిణీ స్త్రీ లా సంరక్షణ పై ఇంటిలో ఉన్నవారికి భర్తలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె సువర్ణ గారు, అంగన్వాడి టీచర్ నర్మద, ఆయాలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఆల్ఫోర్స్ హమ్మింగ్ బర్డ్ మ్యాథ్ ఒలింపియాడ్ లో మోడల్ స్కూల్ విద్యార్థి వైష్ణవి ప్రతిభ

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సిల్వర్ మోడల్,సర్టిఫికెట్ అందుకున్న వైష్ణవి

**చిగురుమామిడి ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కరీంనగర్,ఆల్ఫోర్స్ ఒలింపియాడ్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ లో హమ్మింగ్ బర్డ్ మ్యాథ్ ఒలింపియాడ్ ఫౌండేషనల్ క్లాసెస్ ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.ఒలింపియాడ్ పరీక్షలో ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన సుందరగిరి గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జీల వైష్ణవి యాదవ్ ప్రతిభ కనబరిచగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థినిని అభినందించి సిల్వర్ మెడల్ ను అందజేశారు. అవార్డు



అందుకున్న ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, గణిత ఉపాధ్యాయులు చంద్రారెడ్డి,శైలజ,శ్రీకాంత్ లు అభినందించారు.

# శ్రీరాములపల్లి లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**జమ్మికుంట, ఏప్రిల్08( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.. ఇంటిఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. అవమానిస్తూ,




రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మేకల సురేష్ ,మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, ఒడెలు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజు, సంతోష్ ,పద్మయ, రామస్వామి, రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

**- నూతన సభ్యులకు సభ్యత్వాల స్వీకరణ**

**జమ్మికుంట,ఏప్రిల్08( ప్రజాజ్యోతి ):** వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పనిచేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్ అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు యోహాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా టిడబ్ల్యూజే ఎఫ్ పనిచేస్తుందని, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులు సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ స్థానిక అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు వినతి పత్రాలు



అందజేస్తూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటాలు చేస్తూ జర్నలిస్టులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల కోసం పనిచేస్తుందని అన్నారు. అనంతరం టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన జర్నలిస్టు సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు త్వరగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

**రీల్స్ ఆపేసి రియల్ లైఫ్ రా కౌశిక్ రెడ్డి -ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన కౌశిక్ రెడ్డి**

**- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, ఏప్రిల్08( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని,చెక్కులు వచ్చి నెల రోజులు అయినా ఇంకా వాటిని లబ్ధిదారులకు ఇవ్వడంలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆరోపించారు..కమలాపూర్ మండలం ఉప్పల్ పర్యటించిన ప్రణవ్ ఈ సందర్భంగా కీలక వాఖ్యలు చేశారు.. బీఆర్ఎస్,బీజేపి పార్టీల నుండి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ సరిగ్గా డేట్ అయిపోయే ముందు రోజు కళ్యాణ లక్ష్మీ చెక్కులు లబ్ధిదారులకు పంచుతున్నారని,నియోజకవర్గం మొత్తంలో సుమారు 200 పైచిలుకు చెక్కులు వచ్చి ఉన్నాయని పేదలకు పంచే చెక్కుల విషయంలో ఇలా చేయడం కౌశిక్ రెడ్డికి తగదని అన్నారు.ఇదే పద్ధతిని కొనసాగిస్తే లబ్ధిదారులు స్వయంగా స్థానిక మండల స్థాయి కార్యాలయానికి వెళ్లి చెక్కులను



తీసుకోవాలని,అధికారులు వారికి సహకరించాలని కోరారు.నెలరోజుల క్రితం వచ్చిన చెక్కులను పంచడానికి కూడా కౌశిక్ రెడ్డికి సమయం సరిపోవడం లేదని,రీల్స్ చేయడంలో ఉన్న ఆసక్తి ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా ఉండాలని అన్నారు.రీల్స్ లైఫ్ లో కాకుండా రియల్ లైఫ్ లోకి కౌశిక్ రెడ్డి రావాలని కోరారు.రాజకీయాలు పక్కన పెట్టి చెక్కుల పంపిణీ త్వరగా చేయాలని కోరారు..

# నిందితులను వెంటనే గుర్తించాలి

**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా లోని మోరపెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు తేది ఆదివారం రోజున రాత్రి పాక్షికంగా ధ్వంసం చేశారు. ఈమధ్య ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అనుభవించి రాజ్యాంగాన్ని రచించారు.అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి కానీ వారిపై ఇలా ద్వేషం ఎందుకు వెళ్ళగక్కుతున్నారో అర్థము కావడం లేదు. మేము దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాబట్టి ఇప్పటికైనా వెంటనే నిందితులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్ పల్లి మండలాధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# కుల వివక్ష ఇంకా ఉందనడానికి ఈ సంఘటనే సాక్ష్యం

**మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి అడ్డుపడుతున్న మూర్ఖులు**

**విగ్రహ స్థలం పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడిన అధికారులు ఎమ్మార్పిఎస్ నాయకులు**

**జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కండ్లపల్లి



గ్రామంలో మహనీయుడు భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఎస్సీ మాదిగ వర్గం వారు గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో గద్దె నిర్మించారు. కాగా బీసీ వర్గానికి చెందిన కొందరు కుల వివక్ష చూపుతూ దురహంకారంతో విగ్రహం పెట్టనివ్వమని అడ్డు పడ్డారు. ఈ విషయమై గ్రామస్థులు దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పలుమార్లు పోలీస్ స్టేషన్ లో, ప్రజావాణిలో కూడ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ విగ్రహ ఏర్పాటుకు అడ్డు పడుతూనే ఉన్నారు. మంగళవారం బీర్పూర్ ఎస్సై కుమారస్వామి, స్థానిక ఎంపీడీఓ, ఎంఆర్వో ల సమక్షంలో గ్రామ పంచాయితీ ఆవరణలో సమావేశం నిర్వహించి ఇరు వర్గాలకు అవగాహన కల్పించి సమస్య తీర్చేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టులు హాజరై విగ్రహ ఏర్పాటు స్థలం పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. అంబేద్కర్ కేవలం దళితులకే కాదు బీసీ వర్గానికి ఏం చేశాడో అందరు తెలుసుకోవాలని సూచించారు. అంబేద్కర్ అందరి వాడు ప్రపంచ మేధావి భారతరత్నగా పేరు గాంచిన ఆయన గొప్ప తనం తెలియక అవగాహన లోపంతో ఇలా మూర్?ంగా అడ్డు పడుతున్నారని గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు అన్ని విధాలా మేము అండగా ఉంటామని తెలిపారు. అధికారులు ఎంత చెప్పినా బీసీ వర్గంలోని కొందరు వినకపోవడంతో పై అధికారుల సూచనల మేరకు తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని తిరిగి అధికారులు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుమాల గంగారాం, బెజ్జంకి సతీష్, సంగేపు ముత్తు, బోనగిరి కిషన్, పోడేటి సునీల్, జర్నలిస్టులు గొడిసెల రమేష్, మల్యాల సతీష్ కుమార్ మరియు గ్రామ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 8:**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మంగళవారం రోజున ప్రారంభించారు ఆయనను క్రీడాకారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోన్నాయి టెంకం



శివరామకృష్ణ మాజీ సర్పంచ్ కలిముద్దీన్ మారేడు కొండ సదయ్య కానుగంటి సాయికుమార్ గాండ్ల రాజన్న ఎనగంటి నవీన్ క్రీడాకారులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**

కాల్వశ్రీరాంపూర్(ప్రజాజ్యోతి ఏప్రిల్ 8):కాలువ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్న పల్లె గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రముఖ కాళీ గ్రాఫర డి సతీష్ చేతివ్రతలో విద్యార్థుల కు శిక్షణ ఇచ్చారు ఇందులో ప్రతిభ కనబరిచిన వంగ మేఘన ఆకారపు హరినాథ్ రెడ్డి వైష్ణవి పెంతల శ్రీదేవి పొన్నాల వర్షిత్ ముస్తే కారుణ్యలకు డి సతీష్ పంపించిన ప్రశంస పత్రాలను మంగళవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులకు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ కొంకటి శ్రీవాణి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలి.

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి): ఏప్రిల్ 8 కేంద్రం ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపుతుందని, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మంగళవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం సోమవారం రోజున గ్యాస్ సిలిండర్ ధర పైన 50 రూపాయలు అలాగే పెట్రోల్ డీజిల్ పైన రెండు రూపాయల ట్యాక్స్ ను పెంచడానికి నిర్ణయం తీసుకుందని, ఇది ప్రజలకు ఆర్థికంగా భారమని ఆయన అన్నారు. అంతర్జాతీయంగా చమరు ధరలు, గ్యాస్ ధరలు తగ్గుతుంటే, కేంద్రం ప్రభుత్వం ఇప్పుడు గ్యాస్ సిలిండర్ పైన, పెట్రోల్, డీజిల్ పైన ధరలు ఎందుకు పెంచాల్సి వస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాల్సింది గా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో బ్యారెల్ ధర 120 రూపాయలు ఉన్నప్పుడు లీటర్ పెట్రోల్ కి 65 ఉండేదని నేడు అదే చమరు బ్యారెల్ ధర 60 రూపాయలు ఉంటే పెట్రోల్ డీజిల్ ధరలు 100 రూపాయలు పైబడి ఉన్నాయని, నరేంద్ర మోడీ ధరలు తగ్గిస్తానని చెప్పి ఎన్నికల్లో గెలిచి మాట తప్పి ధరలను పెంచుకుంటూ పోతున్నాడని ఆరోపించారు బిజెపి ప్రభుత్వం అంటేనే సామాన్య ప్రజల పైన ధరలు పెంచి, వారిని తిండికి, విద్యకు దూరం చేసి ఉత్తర భారత దేశ వ్యాపారస్తులకు లక్షల కోట్లు కట్టబెడుతోందని అన్నారు. ధరల పెరుగుదల సమస్యలను ప్రజలు చర్చించకుండా చేయడానికి దేవుడి పేరుతో,మతం పేరు తో రాజకీయం చేస్తూ అసలైన సమస్య నుండి దారి మళ్లిస్తూ కేంద్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిందితులను వెంటనే గుర్తించాలి



మెట్ పల్లి ప్రతినిధి , ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి :జగిత్యాల జిల్లా లోని జగిత్యాల మండలం మోరపెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు తేది ఆదివారం రోజున రాత్రి పాక్షికంగా ధ్వంసం చేశారు. ఈమధ్య ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అనుభవించి రాజ్యాంగాన్ని రచించారు.అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి కానీ వారిపై ఇలా ద్వేషం ఎందుకు వెళ్ళగక్కుతున్నారో అర్థము కావడం లేదు. మేము దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాబట్టి ఇప్పటికైనా వెంటనే నిందితులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్ పల్లి మండలాధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపు**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మండల ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి**

చిగురుమామిడి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాలు,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో జై భీమ్,జై బాపు, జై సంవిధాన్ పాదయాత్రలుకొనసాగుతూన్నాయి.మంగళవారంమండలంలోని సీతారాంపూర్,పిచుపల్లే,ఉల్లంపల్లి గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలను గ్రామ శాఖల అధ్యక్షులు తెలు వెంకన్న యాదవ్,పీచు మల్లారెడ్డి,కానవేణి శివకుమార్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.పాదయాత్ర ద్వారా గ్రామంలోని వీధుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ,రాజ్యాంగ చిత్రపటాలను చేత పట్టుకొని పర్యటించారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సందేశంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమాలకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్,మండల ఇంచార్జి గడ్డంవిలాస్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహాత్మాగాంధీ సిద్ధాంతాలను,అంబేద్కర్ రసిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని,రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందని,రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,వంగర




మల్లేశం,సాంబారి బాబు,అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్కు భాస్కర్,నాగుల,సతీష్,మార్క రాజు,గ్రామ శాఖల అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి, మహమ్మద్ కుదుబుద్దీన్,పీచు మల్లారెడ్డి,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఎనగందుల లక్ష్మణ్,తెలు వెంకన్న,గోగురి మురాహరి రెడ్డి,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు అందెమేకల పరశురాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,బోయిని వంశీకృష్ణ, పోటు మల్లారెడ్డి,పచ్చిమట్ల జగన్ గౌడ్,గోగూరి మురాహారి రెడ్డి,దెంచనోజు చంద్రశేఖర్,కూరెళ్ల కిషోర్,గోలి మహేందర్ రెడ్డి,సంధి రాజిరెడ్డి,ఒంటెల మల్లారెడ్డి,మూసాపురి తిరుపతి,బండ సంపత్, హనుమల్ల మాధవరెడ్డి,గోలి మల్లారెడ్డి,పీచు రాజిరెడ్డి,మామిడి కుమార్ గౌడ్,మూసాపురి పోచయ్య,బొట్ల మొండయ్య,పీచుపల్లి దేవేందర్, పార్వంది సంపత్,తాటిపల్లి పరశురాములు,విలాసాగరం సంపత్,ఆసరి ఐలయ్య,గాలిపెల్లి సదయ్య, మహదేవ్ నరసింహులు,నేరెళ్ల సత్తయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయలకతీతంగా...చొప్పదండి అభివృద్ధి

- ఎన్నికలవరకే రాజకీయం..మిగతా ఐదేండ్లు పార్టీలకతీతంగా అభివృద్ధిపై దృష్టికలిసుంటే అభివృద్ధి సాధ్యం
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదు
- అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





కొడిమ్యాల,ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి): చొప్పదండినియోజకవర్గాన్నిరాష్ట్రంలోనేఅందంగా,ఆదర్శవంతమైననియోజకవర్గంగాతీర్చిదిద్దేందుకురాజకీయలకతీతంగాపనిచేస్తున్నామనికేంద్ర హోంశాఖ సహాయమంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.అందులో భాగంగా రూ.3కోట్ల 47లక్షల 50 వేల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజిఎస్,ఎంపీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డు,వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది.

ముందుగా పూడూర్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి,మండల కేంద్రంలో అంబేద్కర్,శివాజీల విగ్రహానికి పూలమాలలు వేసి రోడ్డు షో నిర్వహించారు.తదనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ చాలా రోజులుగా కొడిమ్యాలప్రజల ఎదురుచూస్తున్న చిరకాల కోరికను నెరవేర్చడం జరిగిందని, రాజకీయాలకతీతంగా కలిసుంటే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమౌతుందో చూపెట్టే ప్రయత్నం చేస్తున్నామని,రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పరస్పర సహకారంతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు అమలు పరచడం జరుతుందని,కేవలం ఎన్నికలప్పుడే రాజకీయం మాట్లాడతామని,మిగతా ఐదేండ్లు పార్టీలకతీతంగా, రాజకీయల కతీతంగా అభివృద్ధి పైనే దృష్టి పెడతామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో రాజీపడకూడదని చెప్పారనిఅన్నారు. బండిసంజయ్‌నియోజకవర్గఅభివృద్ధిలో భాగస్వాముల వుతున్నారని, సంవత్సర కాలంలోనే మండలంతో పాటు మిగతా ఐదు మండలంలో ఎక్కడ రాజీపడకుండా ఏ అవసరం ఉన్న నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నామని భవిష్యత్తులో చొప్పదండి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,తహశీల్దార్ రమేష్, ఎంపీడీఓ స్వరూప,పంచాయితీ రాజ్ డిఈ చంద్రశేఖర్,ఏఈ చంద్రశేఖర్,చొప్పదండి ఏఎంసి చైర్మెన్ కొత్తూరి మహేష్,ప్యాక్స్ చైర్మెన్ మేనేని రాజనర్సింగరావు,ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి,కొడిమ్యాల మాజీ సర్పంచ్ ఏలేటి మమత-నర్సింహారెడ్డి,రేకులపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ కార్యదర్శుల సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి : మెట్ పల్లి బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాసు, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్ లను ఘనంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. వీరు ఎన్నిక అభినందినీయమని న్యాయవాది వృత్తిలో అత్యున్నత స్థాయిలో ఎదగాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు ఎడ్ల పురం అంజయ్య. బైకని కొమురయ్య. మారిపెల్లి కార్తీక్, సీనియర్ క్రీడాకారులు తోకల నరేష్, ముషీర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

కొడిమ్యాల,ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి):మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కల్లేపెల్లి చంద్రయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఆయన వెంట చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్,మల్యాల ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు చిలివేరి నారాయణ,లింగాల అజయ్ తదితరులున్నారు.



# కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు



కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులను మోసగించిందని కొండ దేవయ్య మాట్లాడడం సిగ్గుచేటని కొనరావుపేట మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపులను అడ్డుపెట్టుకొని ఎంతగానో లబ్ధి పొంది ఈరోజు రాష్ట్రంలో మున్నూరు కాపులు గా రెండు భాగాలుగా విడిపోవడానికి కారణం కొండ దేవయ్య గారు అని అన్నారు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని అన్నారు మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఒక ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మనకు ఎంతగానో న్యాయం జరిగినట్టు ఉంటుందని ఏ రోజు కూడా మీరు సపోర్ట్ చేయలేదని అన్నారు అలాగే మండలాల్లోని గ్రామాలలో మున్నూరు కాపు సంఘాల వారిగా డబ్బులు వసూలు చేసి మున్నూరు కాపు సత్రాన్ని నిర్మించారు కానీ ఏ ఒక్క రోజు కూడా ఎవ్వరికీ సత్రం గురించి తెలియపరచలేదు మీరు మున్నూరు కాపులను మోసగించడంలో ముందున్నారని రాష్ట్రంలో మున్నూరు కాపులందరికీ తెలుసునని తెలిపారు గత పది సంవత్సరాలలో మీరు దొరల గడిల దగ్గర ఉండి మున్నూరు కాపులను అడ్డుపెట్టుకొని దొరలతోటి లబ్ధి పొందినారని అలాగే మున్నూరు కాపులకు న్యాయం చేసే విధంగా మీరు ముందుకు పోవాలని అన్నారు కానీ మున్నూరు కాపులను అడ్డుపెట్టుకొని సొంత లాభం కోసం లబ్ధి పొందాలని అన్నారు ఇకనైనా మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటూ మీ సొంతంగా లాభం చేసుకునే విధంగా గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీకి దగ్గర ఉండి లబ్ధి పొందినారు ఇకనైనా విమర్శలు మానుకొని మున్నూరు కాపులకు న్యాయం చేయవలసిందిగా కోరారు ఇకనైనా మీరు ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పుల్కం మల్లేశం దండు విష్ణు ససాల రాజరం ఉప్పల గంగయ్య సాసాల మల్ల రెడ్డి ఔరం సురేష్ నారాయణ మల్లయ్య సురేష్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతోసామాన్య కుటుంభం వండిన భోజనాన్ని తిన్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి(ఏప్రిల్ 08)ప్రజా జ్యోతిః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బుగ్గారం మండలంలోని గంగాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం గంగాపూర్ గ్రామంలోనీ సామాన్య కుటుంబానికి చెందిన రెంటెం మల్లయ్య నివాసంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని మండల నాయకులతో కలిసి తిని మల్లయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని,ఈ రోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ



చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత ఆర్ టీ సి బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని,పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజాన్ని భావితరాలకు అందిస్తాం

**-జాతీయవాదం మా నినాదం..సమైఖ్యత మా లక్ష్యం-డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా..**

**-పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా సంపత్ నియామకం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , ఏప్రిల్08, (ప్రజాజ్యోతి):** భావితరాలకు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించే బాధ్యతను తమ యూనియన్ స్వీకరించిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా తెలిపారు. రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ ఆద్వర్యంలో జిల్లాకేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, జాతీయవాద నినాదంతో జర్నలిస్టులను సమైఖ్యపరచడమే లక్ష్యంగా డబ్ల్యూజేఐ ముందుకు వెళు తోందన్నారు. అనేక యేళ్ళుగా జర్నలిజాన్ని వామపక్ష నేతలు తమ గుప్పిట్లో బందించారన్న ఆయన, క్రమంగా ఆ కబంధ హస్తాల నుండి విముక్తిని పొందుతోందని, ఇది మంచి పరిణామమని అభిప్రాయం వ్యక్తం చేశారు. వామపక్ష జర్నలిజం వలన జర్నలిస్టులకు గానీ, సమాజానికి గానీ పెద్దగా ప్రయోజనం లేదని, దీన్ని గ్రహించిన అనేకమంది వర్కింగ్ జర్నలిస్టు డబ్ల్యూజేఐలో చేరుతున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందిననాడే అసలైన అభివృద్ధి జరిగినట్లని పేర్కొన్న ఆయన, చివరి జర్నలిస్టుకు సైతం ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని రజ్జాభయ్య స్పష్టం చేశారు.

**జిల్లా అధ్యక్షుడిగా సంపత్.**ఃసమావేశం అనంతరం రజ్జాభయ్యా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎర్రోజు వేణుగోపాల్, అధ్యక్షుడిగా జంగ సంపత్, ప్రధాన కార్యదర్శిగా రేబెల్లి విజయభాస్కర్, కోశాధికారిగా తంగల్లపల్లి మధుసూదన్, ఉపాధ్యక్షుడిగా రేవెల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శిగా దొమ్మటి రాజేష్, సహాయ కార్యదర్శులుగా పిట్టల స్వరూపారాణి, కార్యవర్గ సభ్యులుగా మథని క్రిష్ణ, పూసాల వెంకటేష్, పెర్క నీరజ్ ఎన్నికయ్యారు.

# ఇద్దరికి విరిగిన కాళ్ళు... కారు డ్రైవర్ పై కేసు నమోదు

## పట్టణ సీఐ వరగంటి రవి







**జమ్మికుంట, ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలో సోమ వారం రాత్రి నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తుల పై కారు దూసుకెళ్లి కాళు ్ళ విరిగిన ఘటన చోటు చేసు కుంది.. పట్టణ సీఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపా లిటీ పరిధి లోని మోతుకులగూడెం గ్రామానికి చెందిన గాదే మణిదీప్ కి చెందిన ఉనుక లారీలతో వ్యాపారం చేసుకుంటూ ఉండగా తన వద్ద గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న సుమన్ కుమార్ మహత్, పవిత్ర మాజీ డ్రైవర్లు లారీలని పక్కకి ఆపుకొని మడిపల్లి రోడ్డులో గల ఆదిత్య కాటన్ ఇండస్ట్రీస్ ఎదురుగా నిద్రిస్తున్న సమయంలో రాత్రి పదిన్నర గంటలకి మోతుకులగూడెం చెందిన పొన్నగంటి సాత్విక్ కారులో అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి నిద్రిస్తున్న సుమన్ కుమార్, పవిత్ర మాజీ వారి కాళ్లపై నుండి కారుని పోనివ్వగా వారికి ఇద్దరికీ కాళ్లు విరిగి రక్త గాయాలైనాయని పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయగా సాత్విక్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.